కర్నూలు | నంద్యాల
వార్త
5 డిసెంబరు, 2022 సోమవారం పేజీలు 4

# హైకోర్టు పేరుతో ట్రిక్కులు... జిమ్మికులు..!

నంద్యాల క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్తః



హైకోర్టు పేరుతో ట్రిక్కులు, జిమ్మికులు చేస్తున్నారని వైసీపీ పాలకులకు తగదని మాజీ న్యాయశాఖ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి అన్నారు. కర్నూలులో న్యాయరాజధాని ఏర్పాటుకు అపూర్వస్వాగతం పలుకుతున్నామన్నారు. ఆదివారం ఎస్‌బిఐ కాలనీలోని తననివాసంలో విలేఖరులతో మాటా ్లడుతూ మూడున్నర సంవత ్సరాల వైసీపీ ప్రభుత్వంలో రాష్ట ్ర అభివృద్ధి వెనకబాటుపడిందని స్పష్టం చేశారు. పేదల కోసం నవరత్నాలు ప్రవేశపెట్టిన జగన్‌రెడ్డి ఏఒక్క పేదకు సంక్షేమ పథకాలు సమృద్ధిగా అందడం లేదని అరోపించారు. పథకాల పేరుతో పబ్లిసిటి తెచ్చుకుంటున్నారని విమర్శించారు. అనాడు మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అమరావతి రాజధానిగా ఏర్పాటు అయితే ఉత్తరాంధ్ర, రాయలసీమకు అభివృద్ధి చెందుతుందని చెప్పారన్నారు. రాజదానితో పాటు అభివృద్ధిపై కూడ దృష్టిపెట్టాలని సూచించారు. న్యాయరాజధాని వద్దని రాయలసీమవాసులు ఏవరు అడ్డురాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వ కాలంలో న్యాయరాజధాని కోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదని తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



- గతంలో వంద దాకా బట్టమేక పక్షులు...
- ఈ యేడాది ఒక్క పక్షి కనిపించని వైనం
- అటవీశాఖలో సిబ్బంది కొరత..

# ఇక..సెలవా..!?

పక్షులు స్వేచ్ఛ జీవులు, వాటిని కట్టడి చేయలేం. ఇష్టం ఉన్నచోట వాటి ఆవాసం, లేదంటే వలస మార్గమే. కాగా వలస పక్షులకు పెట్టింది పేరు రోళ్లపాడు అభయారణ్యం. స్వదేశీ, విదేశాల పక్షులు ఆకర్షించే అనుకూలమైన వాతావరణం. అవి సంచరించేందుకు వీలుగా గడ్డిబరకలు ప్రధాన ఆకర్షణ. ఇలా చెప్పుకుంటూ పోతే వందలాది పక్షుల నిలయంగా మారిన అభయారణ్యం. ముఖ్యంగా ది గ్రేట్ ఇండియన్ బస్టర్డ్ బట్ట మేక పక్షి తన సంతతి వృద్ధికి ఆకర్షించే ప్రాంతం ఇదే. కాగా ఈ యేడాది కనిపించని బట్టమేక పక్షి కనుమరుగైనట్లేనా. ఇక సెలవా..!

మిడుతూరు, ప్రభాతవార్త :

మండలంలోని రోళ్లపాడు గ్రామ పరిధిలో 1982 సంవత్సరంలో ఒక పక్షిని గుర్తించిన స్థానికులు. దానిని ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకోగా అప్పుడు సంచలన నిజం వెలుగులోకి వచ్చింది. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అంతరించిపోతున్న పక్షుల జాబితాలో మొదటి స్థానంలో ఉన్న ది గ్రేట్ ఇండియన్ బట్టమేక పక్షిగా గుర్తించారు. కాగా పదుల సంఖ్యలో అంటే దాదాపు 100 దాకా పక్షులు ఇక్కడి వాతావరణానికి రావడం అలవాటు పడ్డాయి. దీనికి కారణం ఈ ప్రాంతమంతా గడ్డిబారకలు విస్తారంగా ఉండడం మిడతలు కీటకాలు సంతతి విస్తారంగా ఉండడంతో బట్ట మేకపక్షులను ఈ ప్రాంతం బాగా ఆకర్షించాయి. దీంతో ప్రభుత్వం 926 హెక్టార్ల విస్తీర్ణంలో పొలాలు సేకరించి రోళ్లపాడు అభయారణ్య వన్య ప్రాణి సంరక్షన కేంద్రంగా నామకరణం చేసి డీఆర్ఓ స్థాయి అటవీశాఖ అధికారుల నియామకం జరిగి ప్రత్యేకంగా అటవీశాఖ కార్యాలయం ఏర్పడింది. దీంతో రోళ్లపాడు గ్రామం ప్రపంచ పటంలో ప్రత్యేక స్థానం సంపాదించగా ఎంతో మంది పక్షి ప్రేమికులకు, శాస్త్రవేత్తలకు పర్యాటకులకు కేంద్రంగా మారింది. ది గ్రేట్ ఇండియన్ బట్టమేక పక్షి ఒక మీటర్ ఎత్తు, లేత గోధుమ వర్ణం తెలుపు, తలపై టోపీల నస్యం కలర్ ఉంటుంది. సంవత్సరానికి ఒక గుడ్డు మాత్రమే పెట్టడం దీని ప్రత్యేకత. ఇది గుడ్డుపై 20 రోజులు పొదుగుతుంది. గడ్డి బరకలో మాత్రమే గుడ్డు పెడుతుంది. ఈ పక్షులు మిడతలను కీటకాలను తింటూ పంట పొలాలను ఆశించే చీడ పురుగులను తింటూ రైతులకు మిత్రులుగా మారాయి. ఈ పక్షులు పాకిస్థాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో సరిహద్దులతో పాటు రాజస్థాన్, గుజరాత్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచరిస్తూ ఉంటాయి.

● వివరాలు 2లో



# 'వైకాపా'లో చేరిన 'అర్జున్‌రెడ్డి'

: కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి బుగ్గన
: స్వశక్తితో ఎదిగిన మంచి నాయకుడు అర్జున్ అంటూ కితాబు
: 'ఓట్లు' వేసేవారు మూడు రకాలంటూ బుగ్గన కొంగొత్త బాష్యం
: సేవచేసేందుకే ఎన్నుకునేది...పెత్తనం కోసం కాదంటూ వ్యంగ్యస్త్రాలు
: టిడిపి ఇన్‌చార్జికి నిజంగా 'ఇదేం ఖర్మ' అనేది 'అంతర్మథనం'
: ఏం చెయ్యాలో..ఏం చెప్పాలో... టిడిపి లీడర్లకు తెలియడంలేదు
: అభివృద్ధి పాదయాత్ర మనం చేస్తుంటే... వాళ్లు అదే చేస్తున్నారు
: అభివృద్ధికోసం...సొంత గూటికి చేరాననే సంతోషంవుందన్న అర్జున్
: రాజకీయల్లో క్యారెక్టర్ లీడర్సువుంటే ప్రజాసేవకు మేలన్న 'బుగ్గన'



డోన్, డిసెంబరు 4, ప్రభాతవార్త

అనుకున్నట్టే జరిగింది. గత కొంతకాలంగా పార్టీలో చేరిక విషయంపై కొనసాగుతూ వస్తున్న సందిగ్ధతకు ఆదివారం తెరపడింది. తెలుగుదేశంపార్టీలో కీలకనేత పార్టీ నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి, కమలాపురం సర్పంచ్‌తోపాటు శుభం విలాస్ మేనేజింగ్ పార్టనర్ అయినటువంటి రేగటి అర్జున్‌రెడ్డి రాష్ట్ర ఆర్థికశాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి సమక్షంలో వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. అర్జున్‌రెడ్డి ఇంటివద్ద ఆయన అనుచరులు, అర్జున్ యూత్ సభ్యులు, శుభం విలాస్ శ్రేయోభిలాషులు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన బహిరంగసభా వేదికపై హోరెత్తే నినాదాలమధ్య పార్టీ కండువాను కప్పి అర్జున్‌ను పార్టీలో చేర్చుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు. అంతకుముందు పట్టణంలో మునెపెన్నడూ లేనిరీతిలో ఏ నాయకుడు పార్టీ చేరిక సందర్భంగా చేయనివిదంగా అర్జున్‌యూత్ సభ్యులు మోటార్‌బైక్స్ ర్యాలీని నిర్వహించడంతోపాటు కమలాపురం, చిన్నమల్కాపురం గ్రామాలతోపాటు పట్టణంలోని వివిద కాలనీలకు చెందిన అర్జున్ యూత్ సభ్యులు వందలాదిమది బుగ్గనకు ఫ్లై ఓవర్ బ్రిడ్డివద్ద అర్జున్ నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు.

2లో



## గిట్టుబాటు ధరలేక..
# టమోటాలను పారబోసిన రైతులు



బేతంచెర్ల, డిసెంబర్4, ప్రభాతవార్త:

పండిన పంటలకు గిట్టుబాటు ధరలులేవని రైతులు ఆందోళనలు, నిరసనలు తెలపడంలో భాగంగా బేతంచెర్ల పట్టణంలోని మార్కెట్‌యార్డు నందు టమోటా రైతులు టమోటాలను పారబోసి నిరసనను వ్యక్తం చేశారు. ఆదివారం బేతంచెర్లలో సంత కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లోని రైతులు వారి వారి తోటల్లో సాగుచేసిన టమోటాలను మార్కెట్‌కు తీసుకువచ్చారు. అయితే కనీసం టమోటాలను రవాణాచేసిన చార్జీలు కూడా రాకపోవడంతో రైతులు వాటిని విక్రయించకుండా మార్కెట్‌యార్డు ముందే పారబోసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహిళా రైతులు మాట్లాడుతూ వడ్డీలకు తెచ్చి పంటలు సాగుచేస్తే కనీసం కూలీలు కూడా ఎల్లడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం టమోటాలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

## వైసీపీ పాలనలో కనీస..
# సౌకర్యాలు కలగానే?

**- ఇదేం ఖర్మ కార్యక్రమంలో మాజీ భూమా**

నంద్యాల, డిసెంబరు 4, ప్రభాతవార్తః

వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత ్సరాలు అయిన ప్రజలకు కనీస సౌకర్యాల కల్పిన కలగానే మిగిలిందని ఇదేం ఖర్మ కార్యక్రమంలో నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా అదివారం నంద్యాల పట్టణంలోని 31వ వార్డులో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ భూమా బ్రహ్మానందరెడ్డి అధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు ప్రజలు మాజీ ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం భూమా ఇంటింటికి వెళ్లి గత మూడున్నర సంవత ్సరాలుగా జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలపై కరపత్రాల ద్వారా ప్రజల నుంచి లిఖీతపూర్వకంగా తీసుకున్నారు. వారి మొబైల్‌నుంచి కలిసి పోరాడేందుకు 9261292612 నంబరుకు మిస్డ్‌కాల్ ఇవ్వాలన్నారు. మా జీ ఎమ్మెలే ్య భూమా మాట్లాడుతూ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో నిలువునా ముంచారన్నారు. ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారని భూమా అరోపించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు దీపక్‌రెడ్డి, అమానుల్లా, రాష్ట్ర, నియోజకవర్గ, మండల టిడిపి నాయకులు, వివిధ టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రాయలసీమ ఘర్జన..!





: భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
: అక్కడే మకాం వేసిన సీమ మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు

కర్నూలు, డిసెంబరు 4, ప్రభాతవార్త :

రాయలసీమ ఘర్జన పేరుతో జరుగనున్న బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. అధికార వైసీపీ మద్దతు ఇస్తుండటంతో ఎక్కడి కార్యకలాపాలు అక్కడ చకచకా జరిగిపోయాయి. జేఏసీ ఆధ్వర్యంలో ఈ సభ జరుగోతంది. ఇందులో సీమ ప్రజల సత్తా చాటుతామని నిర్వాహకులు చెబుతున్నారు. తమకు హైకోర్టు కావాలంటూ బలంగా విన్పించనున్నారు. కర్నూలు-నంద్యాల జిల్లాల నుంచి సుమారు లక్షమంది పాల్గొంటారని అంచనా. ఆ మేరకు భారీ ఎత్తున ఏర్పాట్లు చేశారు. పోలీసు శాఖ ట్రాఫిక్ మళ్లింపుతో పాటు పార్కింగ్ ఏర్పాట్లు చేసింది. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టి ంది, అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మూడు రాజధానుల దిశగా అడుగులు వేస్తోంది. సుప్రీంకోర్టు ఇటీవలే ఇచ్చిన మధ్యంతర స్టేతో ఇప్పటివరకు ఉన్న న్యాయపరమైన చిక్కుముడులన్నీ వీడిపోతున్నట్లుగా భావిస్తోంది. దీనితో అధికార వికేంద్రీకరణ దిశగా తక్షణ చర్యలను తీసుకోవడంపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా మూడు రాజధానులకు అవసరమైన కొత్త బిల్లు రూపకల్పనపై కసరత్తు మరింత ముమ్మరం చేసింది. రాష్ట్రంలో మూడు రాజధానులను ఏర్పాటు చేయడంలో భాగంగా కర్నూలును న్యాయ రాజధానిగా బదలాయించాల్సి ఉంది. ఈ ప్రక్రియ కూడా ఊపందుకోనుంది. కర్నూలును న్యాయ రాజధానిగా బదలాయించడానికి, అధికారాన్ని వికేంద్రీకరించడానికి నాన్ పొలిటికల్ జేఏసీ ఇప్పటికే మద్దతు పలికింది. న్యాయ రాజధానిగా ప్రతిపాదించిన కర్నూలులో భారీ బహిరంగ సభను నిర్వహించడానికి చురుగ్గా ఏర్పాట్లు చేస్తోంది. సోమవారం కర్నూలులోని ఎస్టీబీసీ కళాశాల మైదానంలో ఈ సభ ఏర్పాటు కానుంది.

రాయలసీమ గర్జన పేరుతో ఈ బహిరంగ సభను నిర్వహించబోతోంది జేఏసీ. రాయలసీమలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలను సమీకరించ నుంది. లక్షమంది వరకు ఈ సభకు హాజరవుతారని అంచనా. దీనికి అనుగుణంగా ముందస్తు ఏర్పాట్లు చేస్తోన్నారు నాన్ పొలిటికల్ జేఏసీ ప్రతినిధులు. గతంలో విశాఖపట్నంలో నిర్వహించిన బహిరంగ సభను తలదన్నేలా దీన్ని ప్లాన్ చేశారు. రాయలసీమ గర్జన పోస్టర్‌ను అధికార వైఎస్ఆర్సీపీ నాయకులు విడుదల చేశారు. ఈ గర్జన సభకు వైఎస్ఆర్సీపీ మద్దతు ప్రకటించింది. రాయలసీమకు చెందిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు. తమ ప్రభుత్వమే అధికార వికేంద్రీకరణను ప్రతిపాదించిన నేపథ్యంలో వారి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉంటుందనేది తెలిసిన విషయమే. ఇదివరకు నాన్ పొలిటికల్ జేఏసీ విశాఖపట్నంలో నిర్వహించిన సభను కూడా వైసీపీ నాయకులు విజయవంతం చేశారు. అదే తరహాల కర్నూలులో నిర్వహించ తలపెట్టిన సభకూ వైసీపీ నాయకులు అండగా ఉండనున్నారు.

కర్నూలులో జోరుగా సభ ఏర్పాట్లు జరిగాయి. నగరం నిండా ఫ్లెక్సీలు, హోర్డింగులు వెలిశాయి. మూడు రాజధానులను ఏర్పాటు చేయాలనే బ్యానర్లు కనిపిస్తోన్నాయి. ఎస్టీబీసీ గ్రౌండ్స్‌కు వెళ్లే మార్గం పొడవునా పెద్ద ఎత్తున వాటిని కట్టారు. సభ నిర్వహణ ఏర్పాట్లను జిల్లాకు చెందిన మంత్రులు గుమ్మనూరు జయరాం, బుగ్గన రాజేంద్రనాథ్, లోక్‌సభ సభ్యుడు డాక్టర్ సంజీవ్ కుమార్, ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్ రెడ్డి, హఫీజ్ ఖాన్, గడికోట శ్రీకాంత్ రెడ్డి పరిశీలించారు.



# ఘనంగా గీతాజయంతి వేడుకలు

**- భక్తులను ఆశీర్వదించిన పీఠాధిపతి**



మంత్రాలయం, డిసెంబర్ 4, ప్రభాతవార్త:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఆదివారం గీతాజయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్రం, ధరూర్ గ్రామంలో అశేష భక్తుల మధ్య ఈ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా చిన్నారులచేత గీతాపఠనం చేయించారు. అనంతరం భక్తులు పీఠాధిపతికి గురువందనం కార్యక్రమం చేశారు. పీఠాధిపతి భక్తులకు తప్త ముద్రధారణ గావించారు. గీతాపఠనంలో పాల్గొన్న చిన్నారులకు పీఠాధిపతి చేతులమీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులను పీఠాధిపతి ఫల, మంత్రాక్షితలిచ్చి ఆశీర్వదించారు.



# దుఖాణాల కేటాయింపుల్లో లవన్న సక్సెస్..



: శ్రీగిరి క్షేత్రాబివృద్ధికి సమరశంఖం



శ్రీశైలంప్రాజెక్టు, డిసేంబర్04, ప్రభాతవార్త :

కృషి, పట్టుదల, అంకితబావం, సేవబావం, సమదూర దృష్టి, భగవంతునిపై అత్యంత విశ్వాసంతో అ శ్రీశైలం మల్లన్నకు పాత్రుడిగా, సేవకుడిగా శ్రీగిరిక్షేత్రంకు సుదనకుంట లవన్న పాలనాదికారిగా పగ్గాలు చేపట్టారు. క్షేత్రంలో సమస్యలేన్ని ఎదురైన అందులోనే పరిస్కార మార్గాలను అన్వేశించి సానుకూలతకు బాటలు వేశాడు. అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రం ఓ మహాపుణ్యక్షేత్రం. అ శ్రీశైలం మల్లన్న దర్శనాబాగ్యం కోరకు దేశం నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యాలో తరలివస్తుంటారు. దినాదినాభివృద్ధి చేందుతున్న క్రమంలో భక్తుల సౌకర్యాలపై క్షేత్రపాలకులు ధృష్టి సారిస్తుంటారు. ఈనేపధ్యాంలోనే క్షేత్రంలో పర్వదినాల్లో తరలివచ్చే భక్తుల సంఖ్యా మరింత రెట్టింపు అవుతుండడంతో ఆలయ పురవీదులన్ని భక్తజనసందోహంతో కిక్కిరిసిపోతుంటారు. పురవీదుల్లో దుఖాణాలు మార్పు చేస్తే బాగుంటుందన్న సంకల్పం అప్పటి క్షేత్రపాలకులు సమాలోచనలు గావించారు. అలోచనే తరువు అచరణకు శ్రీకారం చుట్టారు. దుఖాణాలకు స్థలం కేటాయింపులు జరిపి నిర్మాణ కట్టడాలను పూర్తిచేసారు. అ తదుపరి దుఖాణాల మార్పునకు క్షేత్రపాలకులు సన్నద్ధం చేసినప్పటికి వ్యాపారస్థులు ససేమిరా అంటూ న్యాయస్థానం అశ్రయించారు. ఇక ఏండ్ల తరబడి సమస్య పరిస్కారానికి నోచుకోక సాగదీతల పర్వం కోనసాగింది. ఈ నేపధ్యాంలోనే క్షేత్రపాలన, అబివృద్ధిపై దృష్టి సారించిన ఎస్. లవన్న మల్లన్నకు రావలసిన రాబడి విషయాలపై సమాలోచన చేసి తమ ధైన శైలిలో తమ సిబ్బందికి ప్రత్యేక సూచనలు చేసి ఏండ్ల తరబడి పెండింగులో ఉన్నా దుఖాణాల బాడుగుల వసూళ్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టి కోట్లాది రూపాయలను మల్లన్న ఖజానాకు చేర్చడంలో విజయకేతనంకు చేరాడు. దుఖాణాల మార్పపై పూర్వ దస్త్రాలతో కసరత్తు చేసి దేవస్థానం అబివృద్ధి, వ్యాపారస్థుల అలోచన విధానాలపై సమాలోచనచేసి అటంకాలేన్ని వచ్చిన సవాలుగా స్వీకరించి న్యాయస్థానంతో మంతనాలు జరిపి తమ అలోచనకు వ్యాపారులను కూడా బాగస్వామ్యులుగా చేసి ఎట్టకేలకు దుఖాణాల మార్ప ప్రక్రియకు రంగం సిద్ధంచేసి కోర్టు ఇచ్చిన మధ్యంత ఉత్తర్వులను అమలు పరుస్తూ 140 దుఖాణాలు లక్కిడిప్ ద్వారా కెటాయింపులకు సన్నద్ధం చేయాగా వాటిలో 101 దుఖాణాలను వ్యాపారుస్థులకు కేటాయించి మెజారిటి వ్యాపార వర్గాలను మేప్పించి దేవస్థాన అబివృద్ధికి మొము కూడా మీ వెంటేనన్న సంకేతంను తీసుకోని వచ్చి కథ సుఖాంతం చేసారు. ఈ నేపధ్యాంలోనే శ్రీగిరి క్షేత్రభివృధ్ ్దకి సమరశంఖంను పూరించి ముందుకు సాగనున్నారు. క్షేత్రంలోని పురవీదుల విస్తరణ చేసి భక్తుడికి అహ్లాదకరమైన వాతవరణం కల్పించి, ఆద్యాత్మికచింతను పెంపోదింపచేసే విధంగా క్షేత్రపాలనాధికారి, అయా విబాగాల అదికారులు పనిచేయల్సి ఉంటుంది.

# 'వైకాపా'లో చేరిన 'అర్జున్‌రెడ్డి'

(మొదటి పేజీ తరువాయి)

పెద్దఎత్తున బాణసంచా పేల్చుతూ డిజె సిస్టమ్స్‌తో చిందులు తొక్కుతూ అడుగడుగునా 'బుగ్గన-అర్జున్'లపై పూలవర్ష కురిపిస్తూ 2వ సచివాలయం, శ్రీనివాసస్కూల్‌మీదుగా ఆనంద ర్యాలీని అర్జున్ ఇంటివరకు పెద్దఎత్తున నిర్వహించారు. అక్కడ పార్టీ చేరికను పురస్కరించుకుని బహిరంగసభను అర్జున్ ఆద్వర్యంలో ఏర్పాటుచేసారు.

**కొందరే ప్రజలకోసం రాజకీయాలు చేస్తారు:**

రాజకీయాల్లోకి వచ్చేవారంతా ప్రజలకు సేవచేసే వారు అనుకుంటే పొరబాటేనని మంత్రి బుగ్గన రాజారెడ్డి అన్నారు. ఎటువంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వంశపారంపర్య రాజకీయవారసత్వాలు లేకుండా కొంతమంది మాత్రమే రాణిస్తూ ప్రజల్లో మమేకమై లీడర్లుగా ఎదుగుతారని అందుకు అర్జున్‌రెడ్డి ఒక గొప్ప నిదర్శనమన్నారు. చిన్న వయస్సులోనే అందరిమన్ననలు పొందుతూ ఎదిగినా ఒదిగే మనస్తత్వాన్ని ఒంటబట్టించుకున్న అటువంటి లీటర్లు కొందరే వుంటారని అందుకు రాజకీయాలకు ఒక సరికొత్త అర్థాన్నిచ్చేవిదంగా మంత్రి మాట్లాడారు. సొంత డబ్బులనుకూడా ఖర్చుచేస్తూ రాజకీయాల్లో పనిచేయానేవారు చాలా అరుదాగా వుంటారని ఆ కోవకు చెందినవాడే అర్జున్ అన్నారు. తాను 2014లో ఎంఎల్‌ఏ కావడానికి క్రియాశీలక పాత్రను పోషించారన్నారు. అర్జున్ వ్యక్తిత్వాన్ని అభిమానించేవారు చాలామంది వుండటం నిజంగా ఆయన అదృష్టమన్నారు. కమలాపురంకు చెందిన ఎంపిపి రాజశేఖర్‌రెడ్డి, అర్జున్‌రెడ్డిలు ఇరువురుకూడా తనకు బందువులేనని మంత్రి చెప్పుకొచ్చారు.

**టిడిపి ఇన్‌చార్జికి నిజంగా 'ఇదేం ఖర్మ' అనే అంతర్మథనం:**

తెలుగుదేశంపార్టీ డోన్ ఇన్‌చార్జి పేరును ప్రస్తావించకుండానే మంత్రి బుగ్గన బహిరంగవేదికపై వ్యంగ్యస్త్రాలను సందించారు. చేసిన అభివృద్దిని తెలియజేసేందుకు ప్రజలకు అభివృద్ది కాన్సెప్టును వివరిస్తూ పాదయాత్రలు చేస్తున్నామని అయితే టిడిపి నాయకులు ఏం చెయ్యాలో తెలియక చివరికి మనం చేసిన పాదయాత్రలే పాపం చేస్తున్నారని అన్నారు. కాని ఎందుకు చేస్తున్నారోకూడా అర్థం కావడంలేదని చెరువులకు నీళ్ల నింపడం లేదని చెప్పేందుకే చేస్తున్నామని దేశం నాయకులు అంటున్నారని ఎటూ వచ్చే నెలలో అన్ని చెరువులకు నీళ్ల నింపుతున్నాం కదా అదికూడా తెలియకపోవడం విడ్డూరమన్నారు. పాపం ఎప్పుడూ వాహనాల్లో వెళ్లి బాదుడు బాదుడు అంటూ అనేవారు ఇదేదో పాదయాత్రలే మేలనుకున్నారేమో ఎం చెప్పాల్లో...ఏం చెయ్యాలో తెలియక మనం చేసిన పాదయాత్రలే చేస్తున్నారన్నారు. మళ్ళీ ఇప్పుడు ఇదేం ఖర్మ అని ప్రారంభించారు. నిజంగా టిడిపి ఇన్‌చార్జికి ఇదేం ఖర్మ అనేది బాగా సరిపోయింటుందంటూ హాస్యోక్తులను సందించారు. పార్టీలో జరుగుతున్న తీరు, నాయకుల వ్యవహారశైలి, ప్రజలకు ఏం చెప్పాల్లో తెలియక టిడిపి ఇన్‌చార్జి లోలోపల మాత్రం ఖచ్చితంగా ఇదేం ఖర్మ అంటూ అంతర్మథనం పడటంమాత్రం ఖాయమన్నారు.

**సొంతపార్టీలోకి వచ్చానన్న సంతోషంఉంది :అర్జున్**

కాంగ్రెస్‌పార్టీలోవున్న తాను ఆ పార్టీ రాష్ట్ర విభజనతో మనుగడ కోల్పోయిన అనంతరం వైకాపాలోకే చేరనని బుగ్గన నాయకత్వంలో పనిచేస్తూ 2014 ఎన్నికల్లో క్రియాశీలకంగా బుగ్గన కోసం పనిచేసానన్నారు. అయితే అనివార్య కారణాలవల్ల కొంతకాలం టిడిపిలోకి వెళ్లాలని అయితే మళ్ళీ ఇన్నాళ్ళకు సొంతగూటికి చేరానన్న సంతోషం తనకు కలుగుతొందని అర్జున్‌రెడ్డి అన్నారు. పార్టీలోకి చేరిన అనంతరం ఆయన వేదికపై ప్రసంగించారు. నిజంగా తాను అభివృద్ది అంటే ఏమిటో మంత్రి డోన్ నియోజకవర్గంలో పనులు చేస్తుంటే తెలుస్తోందని చెప్పారు. బుగ్గన అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే బుగ్గన అన్నట్లు డోన్‌లోనే కాదు ఇతర జిల్లాల్లో సైతం డోన్ పేరు వినపడుతోందన్నారు. ఇంత డెవలప్‌మెంట్ చేసే నాయకుడి వెంట నడవకుంటే మనం ప్రజలకు కీడు చేసిన వాళ్ళం అయితామేమో అనే ఉద్దేశ్యంతో కమలాపురంతోపాటు, డోన్‌లోని క్రిష్ణానగర్ తదితర ప్రాంతాల అభివృద్దికి ప్రభుత్వ సహకారం అవసరమని అందుకే అభివృద్ది ప్రధాతగా పేరొందిన బుగ్గనవెంట నడిచేందుకు నిర్ణయం తీసుకున్నానన్నారు.

**పులివెందుల తర్వాత మనమే ఉండాలి:**

డోన్ ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మీట్ కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, ఈడిగ కార్పోరేషన్ స్టేట్ డైరెక్టర్ టిఇ కేశవయ్యగౌడ్, శుభం విల్లాస్ మేనేజర్ చంద్రశేఖర్, మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ రామచంద్రుడు, సీనియర్ డాక్టర్ పోచా ప్రభాకర్‌రెడ్డిలు అర్జున్ పార్టీ చేరిక సందర్భంగా ఆశీనులయ్యారు. బుగ్గన, అర్జున్‌లతోపాటు వారుకూడా మాట్లాడారు. రాష్ట్రంలో అభివృద్దిలోనూ వచ్చే ఎన్నికల్లో మెజారిటీలోనూ పులివెందులతర్వాత డోన్ నియోజకవర్గం ఉండాలన్నారు. అప్పుడే ఇంతగా అభివృద్ది చేసిన బుగ్గనకు మనమిచ్చే నిజమైన ప్రతిఫలమని ప్రజలకు విజ్ఞప్తిచేసారు. బహిరంగసభకు ముందు శుభంవిల్లాస్ మేనేజర్ డైరెక్టర్ ప్రశాంత్, మేనేజర్ చం ద్రల ఆద్వర్యంలో అర్జున్‌యూత్ సభ్యులు సురేష్ తదితరులు మైటార్‌సైకిల్స్‌తో ర్యాలీ జరిగింది. కార్యక్రమంలో వైకాపా నాయకులు మెట్టుపల్లి వెంకటేశ్వరరెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, వైస్ ఎంపిపి ఎర్రిస్వామి, సీనియర్ అడ్వకేట్ నాగభూషణంరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు టిఇ దినేష్‌గౌడ్, మహేశ్వరరెడ్డి, జనార్దన్, నాగరాజు, కాలేసా, పెద్దయ్య, డీలర్ క్రిష్ణ, కొండపేట మహేంద్రనాయుడు, అర్జున్‌యూత్ నరశింహ, మహేష్, సురేష తదితరులు పాల్గొన్నారు.

## ఇక సెలవా..!

**(మొదటి పేజీ తరువాయి)** అయితే ప్రతి సంవత్సరం బట్ట మేక పక్షులు జూన్, జూలై ఆగస్టు మాసల్లో రోళ్లపాడు కేంద్రానికి వచ్చి గుడ్లు పెట్టి పొదిగి సంతతిని వృద్ధి చేసుకోవడం ఆనవాయితీ. మొదట్లో వందలోపు పక్షులు ఇక్కడ సంచరించేవి. కాలక్రమేనా ప్రతి యేడాది పక్షుల సంఖ్య తగ్గడం మొదలయియంది. ఐదు సంవత్సరాల క్రితం ఒకట లేదా రెండు ఖర్చులు మాత్రమే సంచరించడం ఫారెస్ట్ అధికారులు గుర్తించారు. గత సంవత్సరం ఒక పక్షి మాత్రమే రోళ్లపాడు అభయారణ్య కేంద్రం పరిధిలో సంచరించడం గుర్తించారు. ఈ యేడాది ఒక్క బట్టమేక పక్షి కూడా ఇక్కడకు రాలేదు. ఇక యేడాది ఒక్క పక్షి కూడా రానట్లే. ఇక సెలవేనా. ఇక భవిష్యత్‌లో ఒక్కడ బట్ట మేక పక్షులు సంచారం ముగిసినట్లేనా. బట్టమేక పక్షుల కోసం రోళ్లపాడు పరిసర ప్రాంతాన్ని అభయారణ్యంగా గుర్తించడంతో విపరీతంగా కృష్ణజింకల సంతతి పెరిగింది. జీవవైవిద్యంలో భాగంగా వాటి సంతతిని అదుపు చేసే నక్కలు, తోడేళ్ల సంతతి ఈ ప్రాంతంలో చాలా తక్కువ. దీంతో జింకల సంతతి పెరిగింది. ఇందువల్ల బట్టమేక పక్షుల సంచారానికి ఇబ్బందిగా మారింది. జింకల వల్ల గతంలో బట్ట మేక పక్షుల గుడ్లు పగిలిన సందర్భాలు ఉన్నాయి. అంతేగాకుండా భారీ విద్యుత్ తీగల వల్ల కూడా పక్షులు మృత్యువాత పడుతున్నాయనే వాదన కూడా ఉంది. అలగే రైతులు తాము వేసిన పంటలకు వాడే క్రిమిసంహారిక మందుల వల్ల చనిపోయిన పురుగులను తిని ప్రాణాపాయ పరిస్థితిలో పక్షులు పడే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంటున్నారు. అలాగే విపరీతంగా వేడి పెరగడం వల్ల వాతావరణ పరిస్థితుల వల్ల పక్షి పెట్టిన గుడ్లు పరిపక్వం చెందడం లేదని అధికారులు అంటున్నారు. బట్ట మేక పక్షి గుడ్డు పెట్టి పొదిగినప్పుడు ఫారెస్ట్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా ఆశించిన ఫలితం కనబడడం లేదు. గత మూడు సంవత్సరాల క్రితం వరకు పక్షి గుడ్డు పెట్టిన మురిగిపోయినా సందర్భాలు ఉన్నాయి. ఈ గుడ్డు మగ బట్ట మేక పక్షి తోకలవకుండానే ఆడ బట్ట మేక పక్షి పెట్టిన గుడ్డు అయినందువల్ల గుడ్డు పరిపక్వం కావడం లేదని భావిస్తున్నారు. యేడాది మొదటికే మోసం వచ్చింది. అసలు పక్షి సంచారమే లేదు. కాగా రోళ్లపాడు అభయారణ్య పరిధిలో బట్టమేక పక్షుల సంచారానికి కావాల్సిన వసతులు కనుమరుగయ్యాయని అనుమానాలు కలుగుతున్నాయి. ఫారెస్ట్ అధికారులు బట్ట మేక పక్షిని ఆకర్షించే స్థాయిలో అభయారణ్యాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే స్వదేశీయులే కాదు విదేశీయుల పర్యాటకుల తాకిడి రోళ్లపాడు అభయారణ్యానికి అధికమయ్యింది. పర్యాటకులు ఆశించిన విధంగా వసతి సౌకర్యాలు ఉన్న వారిని అలరించే బట్టమేక పక్షి, ఇతర పక్షుల సంచారం అవసరం. బట్ట మేక పక్షి సంరక్షణ కోసం కావాల్సిన అటవీ సిబ్బంది కొరత ఉంది. ఎందుకంటే ప్రస్తుతం ఉన్న సిబ్బందితో దాదాపు వెయ్యి హెక్టార్ల పరిధిలో బట్టమేక పక్షి సంచారం, వాటి పరిరక్షణ బాధ్యత చేపట్టడం కష్టంగా మారింది. సిబ్బందిని పెంచితే గానీ పక్షుల పరిరక్షణకు పూర్తిస్థాయిలో న్యాయం చేయలేని పరిస్థితి. సిబ్బంది కొరతపై కూడా ఫారెస్ట్ ఉన్నతాధికారుల దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా ఒకప్పుడు బట్టమేక పక్షి ఇక్కడ సంచరించేది అనే మాట రాకుండా వాటి సంచారానికై ఆకర్షించడానికి అభయారణ్య పరిధిలో గడ్డి బరకలను విస్తారంగా పెరిగేలా చర్యలు తీసుకుంటూ వాటిని ఆకర్షించే పంటలు వేసి పర్యాటక కేంద్రంగా మరింత మెరుగైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ విషయంపై డీఆర్‌ఓ తాహిర్ మాట్లాడుతూ బట్ట మేక పక్షులు స్వేచ్ఛ జీవులన్నారు. రోళ్లపాడు కేంద్రం పర్యాటకుల కోసం అధునాతన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పక్షుల సంరక్షనకై నిరంతరం ఎప్పటికప్పుడు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. బట్టమేక పక్షి పరిరక్షణకై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని ఆయన అన్నారు. జింకలను అదుపులో పెట్టేందుకు త్వరలో ఇనుప కంచెను, ప్రత్యేక ఏర్పాట్లను చేయనున్నట్లు ఆయన చెప్పారు.

## రాయలసీమ గర్జన కాదు వైసీపీ గర్జన

**కరూ ్నలు విద్య, డిసెంబరు 4, ప్రభాతవార్త:** స్థానిక బిర్లా కాంపౌండ్‌లోని ఆర్వీఎస్ కార్యాలయంలో వైసీపీ పార్టీ చేస్తున్న గర్జన ఆర్‌వీఎస్, ఎస్‌వీఎస్ నాయకులు మండిపడ్డారు. ఈసందర ్భంగా రాయలసీమ విద్యార్థి సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు సీమ కృష్ణ, సీమ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు లాజరస్ మాట్లాడుతూ అధికారంలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం, కేంద్రంలో బిజెపి ప్రభుత ్వం అధికారంలో ఉండి పొత్తులు ఉన్నాయని మార్చాలన్న తరలించాలన్న అధికారం వాళ్ళకి ఉందని మరి వైసీపీ ప్రభుత్వం ఏవరిమీద గర్జన చేస్తుందని వైసీపీ నాయకులపై మండిపడ్డారు. గత మూడు సంవత ్సరాల నుండి మూడు రాజధానుల పేరుతో కాలయాపన చేస్తు రాయలసీమకు తీవ్ర అన్యాయం చేసిందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని, పార్లమెంటు సమావేశంలో వైసీపీ ఎంపి అడిగిన ప్రశ్నకు హైకోర్టు మార్చాలన్న ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వానికి అందలేదని అనే విషయాలను గుర్తుచేసుకోవాలన్నారు. కృష్ణయాజమాన్యం బోర్డు పెట్టలేని వారు రాయలసీమకు హైకోర్టు ఇస్తామని చెప్పడం సిగ్గుచేటని తెలిపారు. విభజన చట్టం హామిలు గాలికొదిలేసి నా ్యయరాజధాని పేరుతో రాయలసీమకు తీవ్ర అన్యాయం వైసీపీ పార్టీ చేస్తుందని విమర్శించారు. కార్య క్రమంలో ఆర్‌వీఎస్, ఎస్‌వీఎస్ సంఘాల నాయకులు పాల్గొ ్నన్నారు.

## బకాయిలు చెల్లించకుంటే ఉపాధ్యాయులు తిరగబడతారు

**కరూ ్నలు విద్య, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పనిచేసు ్తన్న 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘ పెన్షనర్లకు రావాల్సిన బకాయిలు దాదాపు 2 వేల కోట్ల రూపాయలు తక్షణమే చెల్లించకుంటే ఉపాధ్యాయులు ప్రభుత్వంపై తిరుగుబాటుకు సిద్దపడాలని రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి హెచ్ తిమ్మన్న తెలిపారు. ఈమేరకు ధర్నా సన్నాహక సమావేశ కరపత్రం విడుదల కార్యక్రమం జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన జరిగింది. ఎస్టీయు భవన్‌లో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గోకారి, టికె జనార్థన్, నంద్యాల జిల్లా అధ్యక్షులు అజాం బేగ్ పాల్గొని ప్రసంగించారు. మూడు సంవత ్సరాలుగా ఒక్క కరువు భత్యం విడుదల చేయలేదని,భవిష్యనిధి, జీవిత భీమా చెల్లింపులు ఏడాది కాలంగా లేవని, ఉపాధ్యాయుల 34 వేల పదోన్నతులు ఎక్కడున్నాయని, నెల నెల జీతాలు రాని పరిస్థితి, సిపిఎస్ రద్దు ఏమైందని, కస్తూరిబా ఉపాధ్యాయులకు కనీస వేతనం ఎందుకివ్వరని తదితర సమస్యల పరిష్కారానికి ఈనెల 7న రాష్ట్రంలోని 26 జిల్లా కలెక్టర్ల ఏదుట ధర్నానిర్వహిస్తున్నట్లు తెలిపారు.సుధాకర్‌గౌడ్, జి నాగరాజు, పిం హెచ్ పాలయ్య, శ్రీదర్, శేఖర్, ఉశేన్‌మియా, వెంకటరాముడు, ఎల్లా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యావిధానం పేరుతో ఇబ్బందులు పెట్టడం సరికాదు

**నంద్యాల విద్య, డిసెంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా జాతీయ విద్యావిధానం పేరుతో 3,4,5 తరగతులను సమీపంలోని ఉన్నత పాఠశాలలకు తరలించి ఆ మేరకు ఉపాధ్యాయులకు 30 వేల పదోన్నతులు కల్పిస్తామని గత 10 నెలల నుంచి ప్రకటనల మీద ప్రకటనలు ఇచ్చి ఉపాధ్యాయులతో పదోన్నతులకు విల్లింగ్ తీసుకొని వారికి ప్లేస్ కేటాయించకుండా కాలయాపనచేస్తు సర్దుబాటు ప్రక్రియతో ఉపాధ్యాయులను డిప్యూటేషన్ వేయడం నిలిపివేయాలని పదోన్నతలకు విల్లింగ్ ఇచ్చిన ఉపాధ్యాయులకు ప్లేస్ కేటాయించి ఉత్తర్వులు జారీచేయాలని డిఇఓ అఫీసు ఎడికి, నంద్యాల డివైఇఓకు యూటిఎఫ్ నంద్యాల జిల్లా పక్షాన వినతిపత్రం సమర్పించినట్లు యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జాకీర్ వుశేన్, జిల్లా ప్రసిడెంట్ పివి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో యూటిఎఫ్ నాయకులు, నాగార్జున, మహామ్మద్ కాశిం, ఎస్ మస్తాన్, వలి, కె రామకృష్ణుడు, వైవి రమణ, బిపి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రాణాలను కాపాడే వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలి

**గోనెగండ్ల డిశంబరు 4 ప్రభాతవార్త :** విషసర్పాలు కనపడితే ఆమడ దూరంలో పరిగెత్తే వారికి మనోధైర్యాన్ని కల్పిస్తూ వాటిని చంపడం నెరమంటూనే సమాజంలో ప్రజలు పాటించే జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్న మండల కేంద్రమైన గోనెగండ్లకు చెందిన వ్యక్తి పాముల అజీజ్,అక్బర్ అన్నారు.వీరి సేవలను వెలకట్టలేమని అలాంటి వారికి ప్రభుత్వం గుర్తించి రక్షణ కిట్లు పంపిణీ చేసి ప్రోత్సహించాలని ఎమ్మిగనూరు నియోజకవర్గానికి జనసేన పార్టీ ఇన్‌చార్జి రేఖగౌడ్ తెలిపారు.పాముల అజీజ్,అక్బర్‌ను శాలువతో సత్కరించి సన్మానించారు.రేఖగౌడ్ మాట్లాడుతూ సర్పం ఏదైనా విషపూరితమేనని భవించి పాముకాటుకు గురైన వారు భయనికే ప్రాణాలు కోల్పోతున్నారని గ్రహించి, ఎవ్వరు పాముకాటు వల్ల ప్రాణాలు కోల్పోరాదనే గోప్ప లక్ష్యంతో ప్రజలకు విషసర్పాల గురించి అవగాహన కల్పిస్తూన్న అజీజ్,అక్బర్ అన్నారు. వారి ప్రాణాలను పణంగా పెట్టి జనవాసాల్లో కనపడే పాములను పట్టుకొని అడవుల్లో వెళ్లి వదిలివేయడం జరుగుతుందని అన్నారు.వీరికి ప్రభుత్వం రక్షణ కిట్లు అందజేయాలని కోరారు.సామాన్య ప్రజలు పాముకాటుతో మరణించే వారి సంఖ్య తగ్గిందని అన్నారు.విషసర్పాలు పట్టే సమయంలో ఖచ్చింతగా రక్షణ,జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.జనసేన పార్టీ నాయకులు గానిక భాషా,మాలిక్, రవికుమార్, మల్లి,వెంకటేష్,మునాఫ్,మాభాషా, ఇబ్రహిం,వినోద్,సాదిక్,పులికొండ, పాల్గొన్నారు.

## నేడు జరిగే రాయలసీమ గర్జనకు భారీగా తరలివెళ్దాం..

**దేవనకొండ,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** నేడు కర్నూలులోని ఎస్‌టిబిసి కళాశాల గ్రౌండ్‌లో జేఏసి ఆద్వర్యంలో జరిగే రాయలసీమ గర్జనకు మండలం నుండి వైసిపి నాయకులు భారీగా తరలివెళ్దామని జడ్‌పిటిసి కిట్టు,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,ఎంపిపి లక్ష్మీదేవిలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయలసీమ గర్జన పేరుతో కర్నూలుకు న్యాయ రాజధాని నినాదంతో జేఏసి ఆద్వర్యంలో సభ జరుగుతుందని ఈ కార్యక్రమానికి మండలం నుండి పెద్దఎత్తున కార్యకర్తలు,నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## వాహనాల తనిఖీ

**దేవనకొండ,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన స్థానిక బస్టాండ్ దగ్గర,దేవనకొండ టర్నింగ్ దగ్గర ఎస్ఐ భూపాలుడు ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. వాహన దస్త్రాలు సక్రమంగా లేని వాహనదారులకు,హెల్మెట్ లేని వారికి జరిమానా విధించారు. అలాగే గతంలో వాహనాలకు వివిధ కారణాల చేత జరిమానా విధించిన వాహనాలను తనిఖీ చేసి వాహనదారుల నుండి ఈ చలానా రూపంలో డబ్బులు వసూలు చేసినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడికి లైసెన్స్ తప్పనిసరి అని అలాగే వాహనాలకు సక్రమంగా దస్త్రాలు ఉంచుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని ఆయన సూచించారు.

## 7న విజయవాడలో జయహో బిసి మహాసభను విజయవంతం చేయండి

**దేవనకొండ,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** ఈ నెల 7వ తేదీన విజయవాడలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించే వైకాపా పార్టీ జయహో బిసి-వెనుకబడిన కులాలే వెన్నెముక మహాసభ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్‌పిటిసి కిట్టు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ వైఎస్సార్ జయహో బిసి మహాసభను విజయవంతం చేయాలని బిసిలు నేడు వివిధ హోదాల్లో ఉన్నారంటే దానికి కారణం సామాజిక న్యాయం అవలంభించిన సిఎం జగనన్న వలనేనని బలహీన వర్గాలంటే బలవంతులైన వర్గాలుగా దేశానికి చాటి చెప్పిన జగనన్న నాయకత్వం పట్ల సంపూర్ణ విశ్వాసం ప్రకటించాలని జడ్‌పిటిసి కోరారు.

## రైతురక్షణ యాత్రను జయప్రదం చేయండి

**ఆస్పరి,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** ఈ నెల 16నుండి 20వ తేదీ వరకు జరిగే రైతురక్షణ యాత్రను జయప్రదం చేయాలని రాష్ట్ర ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజు,సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షిలు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏపి ప్రజా నాట్యమండలి జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు వెంకటరాముడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు వేసిన పంటలు అధి క వర్షాల వలన తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. ప్రధాన పంటలైన పత్తి,వేరుశనగ,కంది,సజ్జ మొదలగు పంటలు అధిక వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిని రైతులకు నిరాశ మిగిల్చిందన్నారు. అధిక వర్షాలు రావడంతో చేతికి పంట వచ్చిన సమయంలో 10రోజులు ఏకధాటిగా వర్షాలు కురవడంతో పత్తికాయలు కుళ్లిపోవడం జరిగిందని ఉల్లిగడ్డలు పొలాల్లోనే కుళ్లిపోయాయని దీనివలన రైతులు తీవ్ర నష్టాల్లో కూరుకుపోయారన్నారు. నష్టపోయిన రైతులకు పత్తి,వేరుశనగ,ఆముదం,కంది పంటలకు ఎకరాకు రూ.40వేలు మరియు ఉల్లి,పచ్చిమిర్చి పంటలకు ఎకరానికి రూ.60వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి ఈ నెల 16నుండి 20వ తేదీ వరకు రైతురక్షణ యాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్ర ఆదోని నుండి కర్నూలు వరకు సాగుతుందని కావున రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య, ఉరుకుందప్ప,ఏపి ప్రజానాట్యమండలి నాయకులు తిమ్మ గురుడు, రఘు,ఈరన్న,హుసేని, శివరాముడు,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమకు ద్రోహం చేసింది వైసీపీ ప్రభుత్వమే

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** సీమగర్జనకు హాజరుకాని వారు సీమద్రోహులని ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండించింది. రాయలసీమకు ద్రోహం చేసింది వైయస్ఆర్ ప్రభుత్వమేనని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు విమర్శించారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బాబాఫకృద్దిన్, పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి సోమన్న, ఆంధ్రప్రదేశ్‌వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎ సుబ్బరాయుడు, బి శ్రీనివాసులు విలేఖరుల సమావేశంలో మాటా ్లడారు. ఈసందర ్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ న్యాయరాజధాని హైకోర్టు కర్నూలు అని ప్రజలను మభ్యపెడుతూ మరోపక్క సుప్రీంకోర్టులో అమరావతిలోనే హైకోర్టు ఉంటుందని స్వయాన ప్రభుత్వ న్యాయవాది సుప్రీంకోర్టు సాక్షిగా చెప్పారని కడపలో ఉక్కుకర్మాగారం నిర్మిస్తామని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి శిలాపలకం వేసి మూడున్నర సంవత ్సరాలైనా కర్మాగారానికి ప్రభుత్వం ఏమాత్రం చర్యలకు పూనుకోలేదన్నారు. హంద్రీనీవాకు కాల్వను నిర్మిస్తామని తద్వారా 10 వేల క్యూసెక్కుల నీరు, జిడిపల్లి రిజర్వాయర్ వరకు నీరుతీసుకువస్తామని ముఖ్యమంత్రి అనంతపురం సభలో హామి ఇచ్చి మూడు సంవత్సరాలు అయిందన్నారు. వేదవతి ప్రాజెక్టు నిధులు ఇవ్వకపోవడంపై వైసీపీ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. అధికార పార్టీ ఇలాంటి నిరసనలు, సీమగర్జలు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేయడమే అన్నారు.

## ఘనంగా ఘంటసాల శతజయంతి ఉత్సవాలు

- అలరించిన సంగీత విభావరి

**నంద్యాల విద్య, డిసెంబరు 4, ప్రభాతవార్త:** కళారాధన సాంస్కృతిక సంస్థ, రామకృష్ణ విద్యాసంస్థలు, నంద్యాల లయన్స్‌క్లబ్, నంద్యాల ఐఎంఎ సాహితి స్రవంతి సంయుక్తంగా ఆదివారం రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద అడిటోరియంలో ఘంటసాల శతజయంతి ఉత్సవాలు నిర్వహించారు. కళారాధన అధ్యక్షులు డా.మధుసూధన్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో కళారాధన సాంస్కృతిక సంస్థ సభ్యులతో కలిసి ఘంటసాల చిత్రపటానికి పూలమాలవేసి నివాళు ల్లు అర్పించారు. ఈసందర ్భంగా డా.సహాదేవుడు, డా.మధుసూధన్‌రావు, ఘంటసాల జీవిత విశేసాల గురించి సంగీతం మాదుర్యాన్ని వివరించారు. డా.రవికృష్ణ మాట్లాడుతూ శతాబ్ది గాయకుడు అమరగాయకుడు ఘంటసాల శతజయంతి ఉత్సవాఉ ఇదేరోజు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా అస్ట్రేలియా, ఆమెరికా వంటి అనేక దేశాలలో ఘనంగా ఉత ్సవాలు నిర్వహిస్తున్నారని అందులో భాగంగా నంద్యాలలో ఈకార్యక్రమాన్ని ఏర్పాటుచేశామన్నారు. భవిష్యత్తులో ఘంటసాల విగ్రహం ఏర్పాటుకు కళారాధన కృషిచేస్తుందన్నారు. ఘంటసాల పాటల సంగీత కచేరిలో ప్రముఖగాయకులు ప్రభాకర్, శివకుమార్, రాజు, రైల్వే ఉద్యోగి దేవానంద్, నాగప్రియాంక గానం చేసిన పాటలు ప్రేక్షకులను విశేషంగా అకట్టుకున్నాయి.

## నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వ పాలనలో పెనుమార్పులు

-తెదేపావి విషరాజకీయాలు -గడప గడప మన ప్రభుత్వం 60వ రోజు

**నంద్యాల క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** అట్టడుగునున్న నిరుపేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పెనుమార్పులు తీసుకువచ్చారని సంక్షేమ ఫలాలు ప్రతిఇంటా చేర్చిన మహానేత అని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మూడవవార్డులో కౌన్సిలర్ సమ్మద్ అధ్వర్యంలో ఎమ్మెల్సీ ఇసాక్‌బాషా, వైసీపీ నాయకులతో కలిసి గడప గడప మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ముందుగా ఎమె ్మల్యేను సా ్వగతించారు. ఇంటింటా గడప గడపకు వెళ్లారు. అమ్మ ్మ పెన్షన్ అందుతుందా సంక్షేమ ఫలాలు అందాయా లేదా అంటూ కుశల ప్రశ్నలతో కార్యక్రమాన్ని ముందుకు సాగించారు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్ర ప్రజల్లో సంతోషాలు కనబరుస్తున్నారని తెలిపారు. జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలపై తెదేపా నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని నాటికి విషరాజకీయాలను అల్లుతున్నారని అరోపించారు. ప్రభుత్వంపై తప్పుడు అరోపణలు విమర్శలు చేస్తున్నప్పటికి వైసీపీ ప్రభుత్వం వెంట లక్షలాది ప్రజలున్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తెదేపా నాయకులకు ఓటుతో మరోసారి బుద్దిచెప్పాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, బెస్తసంఘం డైరెక్టరు చంద్రశేఖర్, మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు రేహమాన్, ఇంతియాజ్, ముజిబ్ సికిందర్, ఖుద్దూష్, అన్వర్, ఇసాక్, వైసీపీ కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జీలు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం

**శ్రీశైలంప్రాజెక్టు,డిసేంబర్04,ప్రభాతవార్త :** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకానికి కాకినాడ వాస్తవ్యులు బురులా సత్యనారాయణ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-లను దేవస్థానం పర్యవేక్షకులు రవికుమార్‌కు దాతలు ఆదివారంనాడు విరాళమును అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం విరాళం అందజేసారు. తదుపరి దాతలను శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అందజేసారు.

## సీమ గర్జన కాదు వైసీపీ అరాచక ధర్జన

**నందవరం, డిసెంబరు 4, ప్రభాతవార్త:** నేడు జరగబోయేది సీమ గర్జన కాదు వైసీపీ అరాచక పాలన ధర్జన అని రాయలసీమ ప్రజలను న్యాయరాజధాని పేరుతో మోసం చేసేందుకు సీమ గర్జన కార్యక్రమాన్ని వైసీపీ ప్రభుత్వం పెట్టిందని టిఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు సురేంద్రరెడ్డి అన్నారు. ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ సమస్యలైన తాగు, సాగునీటి ప్రాజెక్టులు, కరువును పక్కనపెట్టేసిన తమ ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు సీమ గర్జన పేరుతో మోసం చేస్తున్నారని అధికార ప్రభుత్వంపై వారు మండిపడ్డారు. శ్రీబాగ్ ఒప్పందంలో మూడు రాజధానులు లేవన్న విషయం తెలియకుండానే అమాయకులైన సీమ ప్రజలను మోసంచేస్తు గర్జన కోసం ముక్కుమోహం తెలియని విద్యార్థులను తరలించి వైసీపీ ప్రభుత్వం డ్రామాలాడుతున్నారు. హైకోర్టు పేరుతో రాయలసీమకు రావాల్సిన హక్కులను తాకట్టుపెట్టిన విద్యార్థి నాయకులు మరోసారి అలోచించాలన్నారు. ఏవరిమీద సీమగర్జన చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ మండల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మూడు రాజధానుల పేరుతో మభ్యపెడుతున్న వైసిపి

**ఆస్పరి,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** మూడురాజధానుల పేరుతో రాష్ట్ర ప్రజలను వైసిపి ప్రభుత్వం మభ్య పెడుతుందని టిడిపి నాయకులు సతీష్‌కుమార్ ఆరోపించారు. ఆలూరు టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు ఆదివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు వద్ద తెలుగు యువత మండల కార్యదర్శి మహేష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు రాజధానుల బిల్లును వెనక్కి తీసుకున్న వైసిపి ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాయలసీమలో గర్జన సభ నిర్వహించే హక్కు లేదన్నారు. వైసిపి ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే పరిపాలన రాజధాని రాయలసీమలో పెట్టాలన్నారు. విభజన చట్టం హామీలు గాలికి వదిలేసి న్యాయరాజధాని పేరుతో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టి మూడేళ్లు పూర్తయినా రాజధాని ఎక్కడగాని నిర్మించలేదని కేవలం రాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకే మూడు రాజధానులను అంటున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలో కొత్త పరిశ్రమలు రాకపోగా ఉన్న పరిశ్రమలు కూడా తరలిపోతున్నాయని దీంతో యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండ పోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసప్ప,బాలు,తెలుగు యువత మండల ఉపాధ్యక్షుడు మారేష్,జూనియర్ ఎన్‌టిఆర్ సేవాసమితి అధ్యక్షులు వీరేష్, షారుక్,లోకేష్ పాల్గొన్నారు.

## పాత, కొత్త వ్యక్తులను గుర్తిస్తున్న రైల్వే పోలీసులు

**ఆదోనిలీగల్, డిశంబర్04, ప్రభాతవార్త ;** గుంతకల్ రైల్వే ఎస్పీ ఉత్తర్వుల మేరకు కొత్త ఫిన్స్ యాప్ మేరకు రైల్వేస్టేషన్‌ల యందు వచ్చి పోయే రైళ్లలో అనుమానిత వ్యక్తులను చెక్ చేస్తూ ఉండడం వల్ల పాత, కొత నేరస్తులను కనిపెట్టవచ్చు. ఈ మేరకు రైల్వే ఎస్ఐ రామస్వామి, సిబ్బంది రైళ్లల్లో తనిఖీలు నిర్వహించారు.

## 18వ రోజు ముగిసిన గీతాజ్ఞాన యజ్ఞం

**కౌతాళం, డిశంబర్04, ప్రభాతవార్త ;** తిరుమల తిరుపతి దేవస్థానం-హిందూ ధర్మ ప్రచార పరిషత్ మరియు దేవదాయ ధర్మదాయ శ్శాఖ సంయుక్త నిర్వహణలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న భగవద్గీత జ్ఞానయజ్ఞం 18 కేంద్రాల్లో భాగంగా కర్నూలు జిల్లా కౌతాళ: మండలంలోని ఉరుకుందలో వెలిసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం నరసింహ ఈరన్నస్వామి దేవస్థానం శ్రీ మద్భగవద్గీత జ్ఞాన యజ్ఞం అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిసింది. ముగింపు సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి, అసిస్టెంట్ కమిషనర్ కె.వాణి మాట్లాడుతూ నవంబర్ 17వ తేదీన ప్రారంభమైన ఈ గీతా జ్ఞాన యజ్ఞం ఆదివారంతో గీతా జయంతి వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి ఒక అధ్యాయం చొప్పున పారాయణం మరియు ప్రవచనం సాగిందని, సర్వమానవాళికి శ్రీమద్భగవద్గీత దిక్సూచి అన్నారు. శ్రీ మద్భగవద్గీత సమస్త మానవాళిని దు:ఖం నుంచి ఉపశమనం కలిగించడంతో పాటు జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎలా ఎదుర్కోవాలో నేర్పిస్తుందని తెలిపారు. భగవద్గీత ప్రవచకులు మాచాని నాగరాజు పండిత పామరులకు అర్థమయ్యే విధంగా చేసిన భగవద్గీత ప్రవచనం, పారాయణం భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులువెంకటేశ్వరరావు, మల్లికార్జున,, తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డితో పాటు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్సార్ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమిలేదు

**కౌతాళం, డిశంబర్04, ప్రభాతవార్త ;** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసిందేమి లేదని, కర్ణాటక మద్యం, అరకమ ఇసుక, అవినీతి తప్ప ప్రజలకు ఏమీ చేయలేక పరిపాలనలో విఫలమయ్యిందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప, క్లస్టర్ ఇన్‌చార్జి వెంకటపతిరాజు అన్నారు. కౌతాళం మండలంలోని కుంటనహాల్ గ్రామంలో 'ఇదేం కర్మ-మన రాష్ట్రానికి' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజలు సమస్యలు తెలుసుకున్నారు. ఎన్నికల్లో వైసీపీ పార్టీ అధినేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రజలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, రాబోయే రోజుల్లో టీడీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు మంచి పనులు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్రిబసవన్నగౌడ్, వెంకటేష్‌గౌడ్, నవీన్‌గౌడ్, బాష, మాల చంద్ర, కురుబ వీరేష్, డాక్టర్ రాజానంద్, ఐటీడీపీ ఉపాధ్యక్షులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే భగవద్గీతకే జయంతి

**బేతంచెర్ల,డిసెంబర్4,ప్రభాతవార్త:** ప్రపంచ దేశాల్లో ఎన్నో గ్రంథాలు ఉన్నప్పటికి మానవళికి మార్గదర్శకమైన భగవద్గీతకే ఒక్కటే జయంతి జరుపుకోవడం జరుగుతుందని పూదోట మఠం నిర్వాహకులు సమరసతా ఫౌండేషన్,సురభి గోశాల ప్రముఖులు అన్నారు.గీత జయంతి సందర్భంగా ఆదివారం బేతంచెర్ల పట్టణంలో పూదోట మఠం నుండి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా గీతను నేర్చుకో నీ రాతను మార్చుకో అంటూ నినాదాలు చేశారు.పాతబస్టాండ్‌కు చేరుకున్న ర్యాలీ మానవహారంగా ఏర్పడింది.ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని పుస్తకాల్లో ఉన్నతమైనది భగవద్గీత ఒక్కటేనని పుస్తకం పుట్టిన రోజు జరుపుకోవడమేనేది భారతీయ గ్రంథమైన భగవద్గీతకే దక్కిందని వారన్నారు.ప్రతిఒక్కరు భగవద్గీతను సంపూర్ణంగాకాని లేదా కనీసం కొన్ని శ్లోకాలైన పఠించడం వల్ల ముక్తి దొరుకుతుందని అన్నారు.ఈ గీత జయంతి వేడుకల్లో భాగంగా భగవద్గీతలోని 12వ అధ్యాయం శ్లోకాల పై విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను,ప్రశంసాపత్రాలను,భగవద్గీత చిన్న పుస్తకంను అందజేయడం జరిగింది.ప్రతి వ్యక్తి భగవద్గీత పై అవగాహన పెంచుకుని పఠించడం ద్వారా జీవనశైలిలో మార్పులు తథ్యమని వారన్నారు.ఆయా కార్యక్రమాలలో బేతంచెర్ల ప్రముఖులు మారుతీ శర్మ,గౌరు ఉసేన్‌రెడ్డి, నాగమోహన్‌రెడ్డి,చంద్రమౌళీశ్వరరెడ్డి,భజన కృష్ణయ్య,సి.యల్.రామయ్య, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, విద్యార్థిని,విద్యార్థులు,పలువురు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అంజన్నా నీకు ప్రణామం..

- ఘనంగా పెండెకంటి అంజినేయ స్వామి ప్రత్యేక పూజలు..

**కోసిగి, డిసెంబరు 4, ప్రభాతవార్త :** కార్తీక పూజలు ముగిసి మార్గశిరంలో చేసే పూజల్లో భాగంగా కోసిగి గ్రామ ప్రాంతవాసులకు ఇలవేల్పు అయిన పెండెకంటి అంజినేయస్వామికి ఆదివారం భక్తులు..ప్రత్యేక పూజలు నిర్వహించారు..అంజన్నా నీకు ప్రణామం అంటూ మొక్కులు చెల్లించి ప్రత్యేకంగా పూజలు చేసారు..కోసిగి గ్రామ శివారు పొలాలల్లో వెలసిన పెండేకంటి అంజినేయ స్వామిని ప్రత్యేకంగా అలంకరించి అన్నదానం చేసారు.. ఈ సందర్భంగా ఆలయ మేటీలైన ఎంపీపీ లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమాలకు వైకాపా మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.. ముందుగా స్వామి వారికి పూజలు నిర్వహించి ప్రసాదాలను స్వీకరించారు..అనంతరం ఆలయ పెద్దలు మురళీమోహన్‌రెడ్డిని పూల మాలలతో సన్మానించారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు బసవరాజు దొర, యువనాయకులు జగదీష్‌స్వామి, నాడిగేని నాగరాజు, కాల్వ లక్ష్మయ్య, కాంట్రాక్టర్ బసిరెడ్డి, పెండేకంటి భాస్కర్, లోకారెడ్డి, ఉరుకుంద ఈరన్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుళ్లీ నరసింహులు, గుడి పెద్దలు రాముడు, ఉసేని, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు..

**ఆలయ నిర్మాణానికి ఎంఎల్‌ఏ విరాళం:**

పెండేకంటి శ్రీ ఆంజినేయస్వామి నూతన ఆలయ నిర్మాణానికి సంబందించి మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి ముందస్తు విరాళంగా రూ.10వేలను అందించారు.. ఈ మేరకు మండల ఇంచార్జీ మురళీమోహన్‌రెడ్డి చేతుల మీదుగా ఎంపీపీ లవకుశ ఈరన్న ఆధ్వర్యంలో పెండేకంటి ఆంజినేయస్వామి నిర్వాహకులకు ఈ నగదును అందించారు.. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాడిగేని నరసింహులు, జగదీష్‌స్వామి, ఉరుకుందు ఈరన్నస్వామి ట్రస్ట్‌బోర్డు సభ్యులు బుళ్లీ నరసింహులు, కాంట్రాక్టర్ బసిరెడ్డి, నరసప్ప, తదితరులు పాల్గొన్నారు..

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి..

**తుగ్గలి,డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,రైతుసంఘం మండల అధ్యక్షుడు,మాజీ వైస్ ఎంపిపి చంద్రశేఖర్ యాదవ్‌లు పేర్కొన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఉప్పరపల్లిలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి వైసిపి పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పార్టీ అధిష్టానం రూపొందించిన కరపత్రం ద్వార వారి సమస్యలు నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో ప్రజలు నానా ఇక్కట్లు పడుతున్నారని రాష్ట్ర ్రంలో నిరుద్యోగ సమస్య నానాటికి పెరిగిపోతుందని విమర్శించారు. గతంలో ఎన్నడూ ఇంత దారుణమైన పాలన చూడలేదని అన్ని వర్గాల ప్రజలు ఈ ప్రభుత్వ హయాంలో కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి గ్రామానికి తారు,సిమెంటు రోడ్లు సహా మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత చంద్రబాబుకే సాధ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగేళ్ళు అవుతున్నా ఏ ఒక్క చిన్న అభివృద్ధి కూడా జరగలేదన్నారు. యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని బు ర్రకథలు చెప్పి కాలం గడిపేసారన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రంలో పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో మాజీ డైరెక్టర్ వై శ్రీరాములు,వైసిపి నాయకులు అప్పవేణు,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు,ఈశ్వరయ్య, టైలర్ కంబగిరి,నారాయణ,మనోహర్,సుంకప్పతో పాటు మరింతమంది టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారుల ప్రెస్‌నోటు నిర్లక్ష్యానికి నిదర్శనం

## - కబోదుల్లా ముగ్గురు గుడ్డిగా సంతకాలు చేసిన వైనం

నంద్యాల, డిసెంబరు 4, ప్రభాతవార్తః మున్సిపల్ అధికారులు ఏమిచేసినా చెల్లుతుందన్న భావనతో వ్యవహారించడం చాల బాధకరం, శనివారం రోజు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కూడా అధికారులు జారీచేసిన నిబంధనల మేరకు మున్సిపల్ అధికారులు ఒక ప్రెస్ నోటును విడుదల చేశారు. మున్సిపల్ అధికారులు కళ్లుండి కబోదిల్లా గుడ్డిగా సంతకాలు చేసుకుంటూ పోతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు నిదర్శనమే ఈ ప్రెస్‌నోట్ విడుదల. వివరాల్లోకి వెళ్లితే డ్రాఫ్ట్‌మాస్టర్ ప్లాన్‌కు సంబంధించిన ప్రెస్‌నోట్‌లో ప్రజలు తెలుసుకునే వీలుగా 30 రోజులు గడువంటూ అధికారులు పోటోలకు పోజులిచ్చి ప్రెస్‌నోట్ విడుదల చేశారు. చాంబర్‌లో కమిషనరు రవిచంద్రారెడ్డి, అసిసె ంటు వెంకటదాసు, అసిస్టెంటు సిటి ప్లానరు నరసింహామూర్తి చేతుల మీదుగా డ్రాఫ్ట్‌మాస్టర్ ప్లా న్ విడుదల చేశారు. ప్రెస్‌నోట్‌లో 3-12-2022 నుంచి 02-01-2022 పరిశీలన నిమిత్తం గుంతబడుతుందని తెలిపారు. ఈఏడాది డిసెంబరు 3 నుంచి 30 రోజులు అంటే వచ్చే ఏడాది జనవరి అంటే 2023వ సంవత్సరం వస్తుంది. అదికూడ చూడకుండా గుడ్డిగా అధికారులు సంతకం చేయడం వారి విజ్ఞతకే వదిలేద్దాం. తప్పులను వెలితీసే పాత్రికేయులకు అంక్షలు విధించడం సబబేనా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడ తెలంగాణ జిఓను నంద్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో పాస్‌చేసుకున్న తరువాత నెల తరువాత జరిగిన సమావేశంలో తప్పుసరిదిద్దుకున్న సంఘటనలు జరిగాయి. ఇటువంటి తప్పులకు ఏవరు బాధ్యలవుతారో అధికారులే తెలపాల్సి


Roc.No.723/G1/2022 Dt: 03/12/2022.

నంద్యాల పురపాలక సంఘము

ప్రెస్ నోట్

కర్నూలు పట్టణాభివృద్ధి సంస్థ (కుడా), కర్నూలు వారు తేది: 03-12-2022 నాడు ప్రచురించిన నంద్యాల డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను నంద్యాల పురపాలక సంఘం నందు ప్రచురించడమైనది. సదరు డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను ఎటువంటి ఛార్జీలు లేకుండా సందర్శించవచ్చును. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ ను అన్ని పని దినము... కార్యాలయపు పని వేళలలో 30 రోజులు వరకు (తేది : 03-12-2022 నుండి 02-01-2022 వరకు) పరిశీలనార్థం ఉంచబడును.

మాస్టర్ ప్లాన్ ప్రతి పాదనలయందు ఏవైన అభ్యంతరములు, సూచనలు మరియు సలహాలు ఉన్నయెడల మునిసిపల్ ఆఫీసు నందు నందు వ్రాత పూర్వకంగా లేదా ఈ-మెయిలు ద్వారా mc.nandyal@cdma.gov.in & apusp21@gmail.com సంతకంతో 30 రోజుల లోగా అనగా తేది 03-12-2022 నుండి 02-01-2022 వరకు లోపుగా పంపవలెను.

కమీషనరు
నంద్యాల పురపాలక సంఘము

## భ్రమరాంబిక నూతన వాణిజ్య
# సముదాయం ప్రారంభం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసేంబర్04, ప్రభాతవార్త :** లలితాంభిక దుఖాణాల సముదాయంలో నూతనంగా నిర్మించిన 36 గదుల భ్రమరాంబిక నూతన వాణిజ్య సముదాయంను ఆదివారంనాడు ఉదయం మహాగణపతిపూజ అనంతరం శ్రీశైలందేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్. లవన్న మరియు ధర్మకర్తల మండలి సభ్యులు ఈ దుఖాణాలను ప్రారంబించారు. తదుపరి ఆలయ ఈఓ, చైర్యన్ సంయుక్తంగా శిలాపలకంను ప్రారంబించారు. దుఖాణాల కేటాయింపుల్లో డిప్పుల్లో పాల్గోని పొందిన వారికి తాళాలను వారికి అందజేసారు. నూతన వాణిజ్య సముదాయంను త్వరితగతిన పూర్తి చేసినందులకు దేవస్థానం ధర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారిచక్రపాణిరెడ్డి ఈఈ రామకృష్ణను ప్రశంశించి శాలువతో సత్కరించారు.



## అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి



**వెల్దుర్తి, డిసెంబర్4, ప్రభాతవార్త :** స్థానిక పోలీస్‌స్టేషన్ పరిధిలోని జాతీయరహాదారి చెరుకులపాడు క్రాస్‌రోడ్డు రైల్వేస్టేషన్‌కు వెళ్లే రహదారిలో గుర్తుతెలియని వ్యక్తి శవమై పడి ఉన్న సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. చుట్టుప్రక్కల వారు గమనించి స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో మృతుని వద్ద గల ఆధారాలతో గుర్తించి కుటుంబసభ్యులకు విషయం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఇతను అనంతపురం టౌన్‌లో కోర్టు రోడ్డు ప్రశాంతి హస్పిటల్ దగ్గర చిన్నకుమారుడు రాజేష్ వద్ద ఉంటున్నాడు. ఇతనికి భార్య చనిపోగా, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడు బిట్స్ కాలేజిలో ప్రొఫెసర్, చిన్న కుమారుడు రాజేష్ పురోహితుడు. ఇతను గుత్తి టౌన్‌లో ఎరువుల దుకాణం నిర్వహించేవాడని కరోనా సమయంలో ఆరోగ్యం క్షీణించడంతో ఖాళీగా ఉంటూ చిన్న కుమారుడు వద్ద ఉంటున్నాడు. ఇతనికి హైబిపి ఉండేదని చిన్నకుమారుడు తెలిపారు. ఇతను కోడుమూరు మండలం లద్దగిరి ప్రక్కన ఉన్న రామాపురంలో తన బావమరిది సుదర్శన్‌స్వామి కుమారుడి వివాహం నిమిత్తం వెల్దుర్తి హైవేలో ఉన్న లిమ్రాస్ ఫంక్షన్ హాల్‌లో ఉండగా ఆ వేడుకలకు హాజరై తిరిగి బయలు దేరే సమయంలో రైల్వేస్టేషన్ దారిలో విజయ్‌విఠల్(57) శవమై కనిపించాడు. ఈ సంఘటనపై వెల్దుర్తి పోలీసులు అనుమానస్పద మృతి కింద కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని వైద్యశాలకు తరలించారు.

# దశాబ్దాలుగా రాయలసీమ వెనకబాటు

### - రాయలసీమ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు అడ్డుకట్ట
### - నేడు సీమగర్జన సభను జయప్రదం చేయండి




**నంద్యాల క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్తః** ఎన్నో దశాబ్దాలుగా రాయలసీమ వెనకబాటుతనంగా మారిందని రాయలసీమ ప్రాంత అభివృద్ధికి చంద్రబాబు నాయుడు అడ్డుకట్ట వేస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. నేడు కర్నూలులో జరిగే సీమగర్జన సభకు భారీగా తరలివచ్చి గర్జనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం తన స్వగృహంలో విలేఖరులతో మాట్లాడారు. ముందుగా గోడపత్రికలను వైసీపీ నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాయలసీమకు నేడు హైకోర్టు ఏర్పాటు చేయడానికి తీసుకున్న చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని రాయలసీమ వాసులు హర్షిస్తున్నారని అయితే రాయలసీమ ప్రాంత వాసి అయిన చంద్రబాబు నాయుడు కోటరీ రాయలసీమకు కర్నూలుకు హైకోర్టు దక్కనివ్వకుండా కుళ్లు కుతంత్రాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ నాయకులు ప్రజల అభ్యున్నతికి పాటుపడాలని హితువు పలికారు. నాడు కర్నూలులో ఉన్న రాజధానిని త్యాగం చేశారు. ఆంధ్రప్రాంత వాసులకు సాగునీటి కోసం రాయలసీమ వాసులు వేలాది ఎకరాలు భూములిచ్చారని గుర్తుచేశారు. జగనన్న కల్పించిన ఈప్రాంత అభివృద్ధికి వచ్చిన గొప్ప అవకాశాన్ని జారవిడచకుండా ఉండాలని స్పష్టం చేశారు. పార్టీలకతీతంగా ముక్తకంఠంతో హైకోర్టు సాధనకు వాణి వినిపించాలని కోరారు. అందరి భవిష్యత్తుకోసం ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సుబ్బరాయుడు, మాజీ కౌన్సిలర్ మునయ్య, గిరిజన సమాఖ్య అధ్యక్షులు బాలనాయక్, బాష తదితరులు పాల్గొన్నారు.

## భవిషత్ తరాల కోసం రాయలసీమ గర్జనను జయప్రదం చేయాలి




**నందికొట్కూరు, నవంబర్ 4, ప్రభాతవార్త:** అన్ని విధాల వెనుబడిన బడిన రాయలసీమ అభివృద్ధి కోసం జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన తల పెట్టిన రాయలసీమ గర్జనను భవిషత్తు తరాల కోసం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో 5న జరిగే గర్జన పోస్టర్లను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డి వికేంద్రీకరణతోనే అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని మూడు రాజధానుల ప్రతిపాదనతో విశాఖలో పరిపాలన రాజధాని, అమరావతిలో శాసనసభ, రాయలసీమలోని కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేసేందుకు అందరు ఆమోదించారని దానిని అడ్డుకునేందుకు ప్రతిపక్ష పార్టీలు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఏపి ఉమ్మడి రాష్ట్రంలో ఒకే ప్రాంతంలో అభివృద్ధి జరగడంతో విభనతో మనం తీవ్రంగా నష్టపోయామని తిరిగి అది పునరావృతం కాకుండా సి.యం. వికేంద్రీకరణతో అన్ని ప్రాంతాలకు సమానంగా న్యాయం చేసేందుకు ఒక బృహత్తర ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని దానికి ప్రజలు మద్దతు తెలుపేందుకు రాయలసీమ గర్జనకు లక్షలాదిగా తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సి.పి, అదనపు కార్యదర్శి చెరుకుచెర్ల రఘురామయ్య, రాష్ట్ర ఉర్దు అకాడమి డైరెక్టర్ అబ్దుల్‌షుకూరుమియ్య, వైకాపా నాయకులు తలముడిపి సిద్దారెడ్డి, అయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## 'కార్యకర్తలకు ఎళ్లవేళలా అందుబాటులో వుంటా
### - మాజీ ఎమ్మెల్యే బీసీ'



**అంకిరెడ్డిపల్లె(కొలిమిగుండ్ల), డిసెంబరు 4, ప్రభాతవార్త :** తమను నమ్ముకొని వెంట నడిచిన కార్యకర్తలకు ఎళ్ల వేళలా అందుబాటులో వుండి, వారి పురోభివృద్ధికి అన్నివిధాలా కృషి చేయడమే తమ కుటుంబ లక్ష్యమని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం కొలిమిగుండ్ల మండలంలోని అంకిరెడ్డిపల్లెలో టిడిపి నాయకులు నంద్యాల రామేశ్వరరెడ్డి, నంద్యాల నారాయణరెడ్డిలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా తెదేపా కార్యకర్త వడ్డె నాగాంజినేయులు కుటుంబం వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. తనతో పాటు తన సతీమణి బీసీ ఇందిరమ్మ, సోదరులు సైతం నిత్యం ప్రజా సేవలో వుంటూ, నియోజకవర్గ ప్రజలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తూన్నామని తెలిపారు. ముఖ్యంగా తమ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో వుంటూ వారి యోగక్షేమాలు తెలుసుకోవడంతో పాటు, వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు కాట్రెడ్డి మల్లికార్జునరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## రాయలసీమ లక్ష గర్జన జయప్రదం చేసి సీమ పౌరుషాన్ని చాటండి
### - ఎమ్మెల్యే కాటసాని



**కర్నూలు క్రైం, డిసెంబరు 4, ప్రభాతవార్తః** నగరంలోని ఎస్టీబిసి కళాశాల మైదానంలో సోమవారం రాయలసీమ గర్జన సభను జయప్రదం చేయాలని పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు, ఓర్వకల్లు, కల్లూరు అర్బన్ మండల ప్రజాప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలకు తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మండలల్లోని ముఖ్య నాయకులతో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాయలసీమ గర్జన సభలో మీతో వచ్చిన ప్రజలకు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. అన్ని గ్రామాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈలక్ష గర్జనను జయప్రదం చేసేలా మీరే చుసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్, కల్లూరు, ఓర్వకల్లు మండలాలలోని ప్రజాప్రతినిధులు, జడ్పీటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రజలు గొర్రెలు కాదు జగన్
### - మాజీ ఎమ్మెల్యే బీవీ



**ఎమ్మిగనూరు డిశంబరు 4 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలోని తన స్వగృహంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ అధికార వైసిపి పార్టీ అధినేత రేపటి రోజున కర్నూలులో నిర్వహించే సింహగర్జన కార్యక్రమంను ఉద్దేశించి ఘాటుగా విమర్శించారు. వైసిపి ముఖ్యమంత్రి, మంత్రులు అంతా ఏమి చెప్తే అది వినడానికి రాయలసీమ ప్రజలు గొర్రెలు కాదు జగన్‌మోహన్ రెడ్డి అని అన్నారు. ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ న్యాయవాధి హైకోర్టు అమరావతిలోనే ఉంటుందని తెలిపి ఇప్పుడు మూడు రాజధానులు పేరిట మూడు ముక్కలాట ఆడుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## బాధ్యతలు తీసుకున్న నూతన ఎస్ఐ మోహన్ కిశోర్ రెడ్డి



**గోనెగండ్ల డిశంబరు 4 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల నూతన ఎం తిమ్మారెడ్డి ఆదివారం బాధ్యతలు తీసుకున్నారు. ఈయన సిరివెళ్ల నుంచి బదిలీ పై వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం. తిమ్మారెడ్డి మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడుతునన్నారు. అలాగే ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటాను అన్నారు. మండలంలో ఉలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. అనంతకు ముందు స్థానిక ఎమ్మెల్యే స్వగృహం నందు ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గట్టి చర్యలు చేపట్టాలని ఎస్ఐకు ఆదేశించారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని ఎమ్మెల్యే ఎస్ఐకు సూచించారు.

## గడప గపడకు మన కార్యక్రమం ఎన్నో సమస్యలకు పరిష్కారం
### - ఎమ్మెల్యే శ్రీదేవమ్మ

**పత్తికొండ, డిసెంబరు 4 ,ప్రభాతవార్త :** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపుతుందని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ అన్నారు. ఆదివారం కనకదిన్నె గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొని గ్రామస్తుల సమస్యలను పరిష్కరించింది. కనకదిన్నె గ్రామంలో ప్రమాదం జరిగి మృతిచెందిన గొల్ల శివ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. గ్రామంలో గడప గడప కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు తమ గోడును గొల్ల నారాయణ, గొల్ల వెంకటలక్ష్మీలు విన్నవించుకున్నారు. నెలరోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని గొల్ల నారాయణ కుటుంబానికి ఆర్థిక సహాయం చేసింది. అలాగే గొల్ల నారాయణ, వెంకటలక్ష్మి దంపతుల ఒక్కగానొక్క కుమారుడు శివ(19)ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. బతుకుతెరువు కోసం కడపలో కూలీ పనులు చేసుకుంటూ కొడుకును ఇంటర్ చదివిస్తున్నారు. మొహరం పండుగ రోజు కనకదిన్నె బ్రిడ్జి వద్ద ప్రమాదవశాత్తు బైక్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి ఈ విషయం సిఎం జగన్ దృష్టికి తీసుకెళ్లి సిఎం సహాయ నిధి కింద ఆ కుటుంబానికి రూ. 5లక్షలు మంజూరు చేశారు. దీంతో కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. ఇంత త్వరగా సమస్యకు పరిష్కారం చేసినందుకు కుటుంబసభ్యులు, గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు ధన్యవాదాలు తెలిపారు.

## 'రామ్‌కో పరిశ్రమలో వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్య ..'



**కొలిమిగుండ్ల, డిసెంబరు 4, ప్రభాతవార్త :** కొలిమిగుండ్ల మండలంలోని రామ్‌కో సిమెంటు పరిశ్రమలో వెల్డర్‌గా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంతో విషాదం నెలకొంది. పోలీసుల కథనం మేరకు ఒరిస్సా రాష్ట్రం గజాం కు చెందిన శంకరరెడి (25)రామ్‌కో పరిశ్రమలో గత రెండు సంవత్సరాలుగా వెల్డింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. పరిశ్రమ ఆవరణంలోనే స్నేహితులతో కలిసి రూమ్‌లో నివాసం వుంటున్న శంకరరెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, క్షణికావేశంలో ఎవ్వరూ లేని సమయంలో గదిలోని సీలింగ్ కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు పెర్కొన్నారు. ఈ మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## క్రీడలను ప్రోత్సహించాలి

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 4, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటి అధ్వర్యంలో ఆంధ్రచెస్ అసోసియేషన్ నిర్వహణలో అదివారం స్థానిక పద్మావతీనగర్ శాప్ స్టేడియంలో శాప్‌చెస్ లీగ్ పోటీలు ప్రారంభమయ్యాయి, కార్య క్రమానికి జిల్లా స్పోర్ట్స్ అథారిటి అధికారి నరసింహారాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆల్ కర్నూలు చెస్ అసోసియేషన్ అధ్యక్షులు ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు డా. రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని చెస్‌పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా డా. జి. రవికృష్ణ మాట్లాడుతూ ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్స హించేదానిలో భాగంగా స్పోర్ట్స్ అథారిటి అఫ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్వర్యంలో క్రీడాపోటీలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు. ఈసందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ రాష్ట్రశాప్ చెస్ లీగల్ పోటీలు ఏడు ప్రాంతాల్లో ఆదివారం నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈఓపెన్ చెస్ పోటీల్లో ఒక్కొక్క ప్రాంతం నుండి 5 మంది సూపర్‌చెస్ లీగ్ పోటీల్లో పాల్గొంటారని ముఖ్యమంత్రికి క్రీడాసంఘాల తరుపున ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆంధ్రచెస్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి ఇమామ్, 150 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు.



## నాటు సారాయికి దూరంగా తలెత్తుకుని తిరగండి



**కోవెలకుంట్ల, డిశంబరు 4, ప్రభాతవార్త :** గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల్లో ఒకటైన నాటు సారాతయారికి, సరఫరాకు దూరంగా ఆఉండి తల ఎత్తుకుని తిరగాలని ఎన్ఫోర్స్మెంటు సిఐ శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. నాటు సారాయి నిర్మూలించడానికి పరివర్త పోగ్రాం నిర్వహించాలని జిల్లా అదికారులు అదేశాల మేరకు శనివారము స్థానిక గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి అద్యక్షతన పరివర్త పోగ్రాం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న సిఐ మాట్లాడుతూ నాటు సారాయి అసాంఘిక కార్యకలాపాలో చాలా అపాయమైనదని దానిని నిర్మూలనకు అందరు నడుంబిగించాలని ఎక్కడే అది కనిపించిన అలాగే సరఫరా చేస్తు మాకు సమాచారము అందించాలని కోరారు. అలాగే తయారు చేస్తున్నవారు, అలాగే వ్యాపారులు ఇకనైన దాని జోలికి వెళ్లవద్దని కోరారు. మీరు దానికి దూరంగా ఉంటే ప్రభుత్వం మీకు పునరావాసము కల్పిస్తుందని చెప్పారు. చిన్న చిన్న వ్యాపారులు చేసుకోని అందరి ముందు తల ఎత్తుకు జీవించాలని కోరారు. ఈనాటు సారాయి వ్యాపారము చేయడము వల్ల పది మందిలో చులకన బావము ఏర్పడుతుందని అది మా కుటుంబాలకు కూడా మచ్చ తెస్తుందని చెప్పారు. అలాగే మీ పిల్లలకు కూడా సమాజములో చాలా చెడ్డ పేరు వస్తుందని కావున దానికి దూరముగా ఉండాలని పిలుపు నిచ్చారు.

## రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతి

**ఆదోనిలీగల్, డిశంబర్04, ప్రభాతవార్త ;** ఆదోని రైల్వే స్టేషన్‌కు దగ్గరలో ఓ వ్యక్తి పట్టాలు దాటుతూ ప్రమాదవశాత్తు మృతిచెందిన సంఘటన ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ రామస్వామి తెలిపిన వివరాల మేరకు, రైల్వే స్టేషన్ సమీపాన ఉంటే రాజాసాబ్ కొట్టాల ప్రాంతానికి చెందిన కొండయ్య రెండో కుమారుడిగా గుర్తించారు. శేఖర్ అనే మృతుడు డిగ్రీ వరకు చదువుకున్నాడని, అప్పుడప్పుడు ఏదో చిన్న పనులు చేస్తూ ఉండేవాడని, మొన్న తండ్రి కొండయ్యకు చెప్పి కర్నూలుకు వెళ్తానని చెప్పాడన్నారు. రాత్రి ఇంటికొస్తూ తెల్లవారుజామున రైలు పట్టాలు దాటుతుండగా ఈ ఘటన జరిగి ఉండొచ్చని తండ్రి కొండయ్య ఆవేదన వ్యక్తం చేశాడు. మృతుని సెల్‌ఫోన్ ఆధారంగా ఎస్ఐ ఫోన్ చేస్తే తండ్రి వచ్చి తన కొడుకుగా గుర్తించాడని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## నేడు స్పందన కార్యక్రమం

**నంద్యాల హాస్పటల్, డిసెంబరు 4, ప్రభాతవార్తః** ప్రతిసోమవారం ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను స్పందన కార్యక్రమం యధావిధిగా వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో కార్యక్రమం జరుగుతుందని జిల్లా కలెక్టరు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించే స్పందన కార్యక్రమం ఉదయం 9.30 నుంచి ప్రారంభం అవుతుందని జిల్లా అధికారులు హాజరుకావాలని తెలిపారు. అలాగే జిల్లా కేంద్రాలతో పాటు మండల నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధావిధిగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.